## క్లుప్తంగా

### 5 వరకు పింఛన్ల పంపిణీ

కొయ్యలగూడెం: ఏప్రిల్ నెల 1, 2 తేదీలు సెలవు రోజులు కావడంతో పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం వడివడిగా ప్రారంభించారు. ఉదయం 6 గంటల నుంచే పెన్షన్లు పంపిణీ చేసినట్టు సచివాలయాల మండల కోఆర్డినేటర్ నూకల రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆదేశాల మేరకు రాత్రి 9 గంటల వరకు ఈనెల ఐదో తేదీ వరకు పింఛన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల కొన్ని సచివాలయాల పరిధిలో పెన్షన్లు నాలుగో తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీఓ కేఆర్ఎస్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. మండలంలో 10,101 మంది లబ్ధిదారులకు రూ.2,81,93,250 పంపిణీ చేయాల్సి ఉందన్నారు.

### చెత్త సేకరణపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీహరి

బుట్టాయగూడెం: దొరమామిడి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో ఎంపీపీ కారం శాంతి అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ ఎం.శ్రీహరి మాట్లాడుతూ తడి, పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా కృషి చేయాలని అన్నారు. సర్పంచ్‌లు తెల్లం రాముడు, తెల్లం వెంకటలక్ష్మి, పెడకం విజయలక్ష్మి, తాతి సీత, మడకం రామలక్ష్మి పాల్గొన్నారు.

### ఛత్రపతి శివాజీకి నివాళి

జంగారెడ్డిగూడెం: సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఛత్రపతి శివాజీ వర్ధంతి కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ శివాజీ నుంచి విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, దేశభక్తి అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ శివాజీని మనం స్మరించుకోవడం మన బాధ్యతన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

### వెండి సర్పకిరీటం సమర్పణ

జంగారెడ్డిగూడెం: స్థానిక బైనేరు వాగు వద్ద ఉన్న ఉమాసహిత రాలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సందర్భంగా అభిషేకాలు, పూజలు చేశారు. అక్కంపేటకు చెందిన పారేపల్లి కిరణ్‌కుమార్ 750 గ్రాముల వెండి సర్ప కిరీటాన్ని స్వామి వారి అలంకరణ నిమిత్తం బహూకరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు బొచ్చు రామ్మోహన్‌రావు, మేక సింహాద్రిలు తెలిపారు. అర్చకులు తేజ దాతలకు వేద ఆశీర్వాదం అందించారు. రిటైర్డ్ వీఆర్‌ఓ, భక్తులు పాల్గొన్నారు.

### శివక్షేత్రానికి ఉయ్యాల సమర్పణ

పోలవరం రూరల్: పోలవరం మండలం పట్టిసం శివక్షేత్రానికి దాతలు ఉయ్యాల సమర్పించారు. వీరేశ్వరస్వామి దేవస్థానానికి రాజమండ్రికి చెందిన చర్ల సుధాకరరావు, వెంకటలక్ష్మి దంపతులు రూ.40 వేలు విలువ చేసే టేకు ఉయ్యాలను సమర్పించినట్టు దేవస్థానం ఈఓ ఎస్.సంగమేశ్వర శర్మ తెలిపారు.

### జూదరుల అరెస్ట్

ద్వారకాతిరుమల: మండలంలోని రామసింగవరం పంచాయతీ గొడుగుపేటలో పేకాట శిబిరంపై పోలీసులు సోమవారం దాడి చేసి నలుగుర్ని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.2,200, పేకముక్కలు 52, బైకులు 6 స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.





# పథకాల అమలులో గృహసారథుల పాత్ర కీలకం

'మా నమ్మకం నువ్వే జగన్'పై అవగాహన



సీతానగరంలో 'మా నమ్మకం నువ్వే జగన్' లోగోను విడుదల చేసిన దృశ్యం



ఆశన్నగూడెంలో జగనన్నే మా భవిష్యత్‌పై అవగాహన కల్పిస్తున్న శాంతారావు

చింతలపూడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో గృహసారథులు కీలక పాత్ర పోషించాలని మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండలంలోని రేచర్ల, యర్రగుంటపల్లి, సీతానగరం, చింతంపల్లి గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబాన్నీ పలకరించి అభివృద్ధి సంక్షేమ పాలన గురించి ప్రజలకు వివరించాలని శ్రీనివాసరావు కోరారు. ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టడంతో పాటు ప్రభుత్వ పథకాలపై ఓటర్లలో చైతన్యం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బి.రాంబాబు నాయక్, రేచర్ల సర్పంచ్ శివరామకృష్ణ, యర్రగుంటపల్లి సర్పంచ్ టి.రాణి, చింతంపల్లి సర్పంచ్ తాంత్ర రామకృష్ణారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి, మండల పరిషత్ చీఫ్‌విప్ కె.రామారావు, తుమ్మూరి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జగన్‌ను మళ్లీ సీఎంను చేద్దాం**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసేందుకు కష్టపడి పనిచేయాలని నగర పంచాయతీ సచివాలయాల కన్వీనర్ ఎస్ దుర్గారావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులతో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు హయాంలో పాలన, సీఎం జగన్ సంక్షేమ పాలనను పోల్చి ప్రస్తుతం ప్రజలకు అందుతోన్న పథకాల లబ్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి లబ్ధిదారునికీ పథకాలు అందేలా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఎస్.రాంబాబు, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల యూత్ కన్వీనర్ వెంపా కృష్ణ, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మిరియాల దిలీప్, ప్రకాష్, సచివాలయ కన్వీనర్లు, పేర్రాజు, కన్నబాబు, లలిత కుమారి, బండారు గోపి, నరేంద్రరాజు, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.

**7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్'**

లింగపాలెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 7 నుంచి 20వ తేదీ వరకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం లింగపాలెం మండలంలో ఇంటింటీ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్టు సచివాలయ మండల ఇన్‌చార్జి అన్నపనేని శాంతారావు తెలిపారు. లింగపాలెం మండలం ఆశన్నగూడెం సచివాలయంలో సోమవారం వేములపల్లి, ముడిచెర్ల, రంగాపురం, కె.గోకవరం-1, అన్నపనేనివారిగూడెం, అయ్యపరాజుగూడెం సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లకు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. శాంతరావు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. ప్రతి ఇంటి వద్దా స్టిక్కర్ అంటించి, ప్రజా మద్దతు పుస్తకం అందజేయాలని సూచించారు. లబ్ధిదారుల మొబైల్ ఫోన్‌పై స్టిక్కర్లు అంటించాలన్నారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలను పోల్చే కరపత్రాలు ఇంటింటికీ అందజేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఏఎంసీ మాజీ చైర్మన్ మందలపు సాయిబాబు, వైఎస్సార్‌సీపీ మండల ముఖ్యనేత మునునూరి వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పానుగంటి రాము, రావి కొండయ్య, సుబ్బారావు, కె.రామకృష్ణ, మందలపు నర్సింహారావు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయము, పోలవరం
### కార్యాలయము ఫోన్ నెం.08811-251250

ఆర్.నెం.సి.బి/20/2023-24 | తేది:31-03-2023

**పోలవరం - పురుషోత్తపట్నం ఫెర్రి టెండరు కం బహిరంగ వేలము ప్రకటన**

ది.11-04-2023 వ తేదీన మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 2023-24 సం.రం.నకు (01-04-2023 నుండి 31-03-2024) టోల్గు వసూలు చేసుకొనుటకు సీల్డ్ టెండరుతో కూడిన బహిరంగ వేలము నిర్వహించబడును. ఆసక్తి గల కాంట్రాక్టర్లు టెండరు కం బహిరంగ వేలము నందు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

| వరుస నెం | టెండరు వివరములు | టెండరు విలువ |
|---|---|---|
| 1. | పోలవరం-పురుషోత్తపట్నం 2023-24 సం.రం.నకు సంవత్సరం వసూలు కాలము | 01-04-2023 నుండి 31-03-2024 |
| 2. | ప్రభుత్వం వారు నిర్ణయించిన కనిష్ఠ వేలము రేటు | రూ.10,01,000/- |
| 3. | సాల్వెన్సీ మొత్తము | రూ.10,01,000/- |
| 4. | టెండరు షెడ్యూలు ఖరీదు | రూ.500/- |
| 5. | సేల్స్ టాక్స్ | రూ.100/- |
| 6. | షెడ్యూలు ఖరీదు చెల్లించవలసినదిగా విధానము | 8448-109-001 మండల ప్రజా పరిషత్ పోలవరం పద్దున ట్రెజరీ ద్వారా చలానా రూపంలో చెల్లవలెను |
| 7. | టెండరు షెడ్యూల్ కొరకు దరఖాస్తు స్వీకరించు తేది మరియు సమయం | 02-04-2023 నుండి 10-04-2023 వరకు సాయంత్రం 5.00 గం.ల వరకు (కార్యాలయపు పనివేళల యందు) |
| 8. | టెండరు షెడ్యూలు స్వయముగా ఈ కార్యాలయమునకు అందజేయవలసిన ఆఖరి తేది | ది.11-04-2023 మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు |
| 9. | బహిరంగ వేలము తేది మరియు సమయం | ది.11-04-2023 మధ్యాహ్నం 2.00 గం॥లకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము |
| 10. | సీల్డ్ టెండరు తెరుచు తేది మరియు సమయం | ది.11-04-2023 న జరుగు బహిరంగ వేలము తదుపరి టెండర్లు తెరువబడును |
| 11. | టెండర్లు తెరుచుట/బహిరంగ వేలము జరుగు ప్రదేశం | మండల ప్రజా పరిషత్ కార్యాలయము,పోలవరం |

టెండర్లు తిరస్కరించుట గాని, వేలం ప్రక్రియ వాయిదా వేయుటకు గాని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్,పోలవరం వారికి పూర్తి హక్కులు కలవని తెలియ చేయుచూ, టెండరు షరతులు వేలం నిబంధనలు మరియు ఇతర సమాచారం కొరకు కార్యాలయపు పనివేళలో సంప్రదించవలెను.

స్థలం : పోలవరం,
తేది:31-03-2023

మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, పోలవరం

# సీఎం జగన్‌తోనే మహిళల ఆర్థికాభివృద్ధి



తడికలపూడిలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు

కామవరపుకోట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. మూడో విడత ఆసరా పథకం అందుకున్న సందర్భంగా సోమవారం తడికలపూడి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద రమేష్ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేష్ మాట్లాడుతూ ఆసరా అంటేనే మహిళల కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప భరోసా అన్నారు. తు.చా. తప్పకుండా ప్రతి పథకం కూడా నేరుగా లబ్ధిదారులకు అందేలా సీఎం జగన్ కృషి చేస్తున్నట్టు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో 175 సీట్లను గెలుపించుకొని జగన్ మళ్లీ సీఎం అయ్యే విధంగా మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తపల్లి రజని శ్రీనివాస్, ఎంపీటీసీ కొప్పర్తి లక్ష్మి, మేరుగు నాగరాజు, కొండపల్లి ధర్మరాజు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### నేడు ఆసరా చెక్కుల పంపిణీ

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లిలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్‌లో మూడో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ కేఎం మంగతయారు తెలిపారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొంటారని పేర్కొన్నారు.

### విద్యా సామగ్రి పంపిణీ

చింతలపూడి: మెట్టగూడెం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు సోమవారం అందజేసినట్టు డీపర్ లైఫ్ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ కె.బుచ్చిబాబు సోమవారం తెలిపారు.

## బహిరంగ వేలము ప్రకటన

**ది టి.నర్సాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ నెం.E-1481, టి.నర్సాపురం**

ఏలూరు జిల్లా, టి.నర్సాపురం మండలం, టి. నర్సాపురం గ్రామములో గల టి.నర్సాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.నెం. E-1481, టి. నర్సాపురం నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీ దారులు సదరు సంఘము నందు ఋణము తీసుకొని తిరిగి చెల్లించకపోవుట వలన వారు సంఘమునకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన తేదిలలో డిప్యూటీ రిజిస్ట్రారు/ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారం ది.11.04.2023వ తేది మంగళవారం మరియు ది.12.04.2023వ తేది బుధవారం రోజున అసిస్టెంట్ రిజిస్ట్రార్/సీనియర్ ఇన్‌స్పెక్టర్/ సేల్ ఆఫీసర్ ( ఆన్ స్పెషల్ డ్యూటీ), జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి.బ్రాంచ్ : చింతలపూడి వారిచే టి.నర్సాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.నెం.E-1481, టి. నర్సాపురం ఆఫీసు భవనము నందు ఈ దిగువ తెలిపిన తేదిలలో బహిరంగ వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలము పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | జి.నెం. | ఇ.పి.నెం. | బకాయి బాకీదారుని పేరు | ఆస్తి ఉన్న గ్రామం | సర్వే నెం. | విస్తీర్ణం (యం.సెం) | సరి హద్దులు | చెల్లించవలసిన మొత్తము | వేలము వేయు తేది, సమయం స్థలము |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 5497 | 769/22-23 | తేలి వెంకన్న తండ్రి: రామయ్య | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం | 243/2 | Ac 0.20 Cts (ఇంటి స్థలము) | కలవు | రూ.3,40,086/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 ఉ:10.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 2. | 5334 | 44/21-22 | మహాదేవ రాంబాబు తండ్రి: బ్రహ్మాచారి | బంధంచర్ల గ్రామం టి.నర్సాపురం మండలం | 19/4 | 290.4 Sq. Yds (ఇంటి స్థలము) | కలవు | రూ.2,28,161/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 ఉ:11.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 3. | 4185 | 763/22-23 | శ్రీ రాజరాఘవరాజు రంగరాజు తండ్రి: యజ్ఞంరాజు | రాజుపోతేపల్లి గ్రామం టి.నర్సాపురం మండలం | 289/1 | Ac 7.38 Cts | కలవు | రూ.1,38,54,738/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 ఉ:11.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 4. | 3487 | 760/22-23<br>19/21-22 | పిన్నికోయిన వెంకటేశ్వరరావు తండ్రి: వీరయ్య | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం | 243/1A2<br>240/2B2<br>Total | Ac 0.38<br>Ac 0.35<br>Ac 0.73 Cts | కలవు | రూ.2,30,285/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:12.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 5. | 2427 | 2108/22-23<br>62/21-22 | కోట వెంకటేశ్వరరావు తండ్రి: రామయ్య | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం<br>గురువాయిగూడెం గ్రామం టి.నర్సాపురం మండలం | 255/2<br>106<br>209/3<br>Total | Ac 2.81<br>Ac 1.20<br>Ac 2.00<br>Ac 3.40 Cts | కలవు | రూ.29,24,702/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:12.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 6. | 4283 | 545/16-17<br>2284/16-17<br>2316/16-17<br>563/18-19<br>564/18-19 | బీమువరపు ప్రసాద్ తండ్రి: రామారావు | కేతవరం గ్రామం టి.నర్సాపురం మండలం | 129<br>131<br>130<br>133<br>132/1<br>123/1<br>Total | Ac 1.10<br>Ac 0.28<br>Ac 1.32<br>Ac 0.10<br>Ac 0.55<br>Ac 0.05<br>Ac 3.40 Cts | కలవు | రూ.35,52,471/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:01.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 7. | 3704 | 549/16-17<br>2306/16-17<br>2234/16-17<br>587/18-19<br>746/22-23 | కార్నీడి జగన్నాధరావు తండ్రి: రామచంద్రరావు | ఏపిగుంట గ్రామం టి.నర్సాపురం మండలం | 138/2<br>227/2<br>227/4<br>360/1<br>361/1<br>Total | Ac 1.04<br>Ac 0.40<br>Ac 0.58<br>Ac 1.80<br>Ac 1.00<br>Ac 4.82 Cts | కలవు | రూ.22,25,875/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:01.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 8. | 5851 | 792/22-23<br>796/22-23 | మట్టా శ్రీనివాస్ తండ్రి: రాజాబాబు | పరంపూడి గ్రామం కొయ్యలగూడెం మండలం | 324/2 | 150 Sq. Yds (ఇంటి స్థలము) | కలవు | రూ.7,48,788/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:2.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 9. | 5035 | 801/22-23 | పామర్తి సాయిమనోజ్ తండ్రి: వెంకట సత్యనారాయణ | చింతలపూడి గ్రామం చింతలపూడి మండలం | 833/5A | 219¼ Sq. Yds (ఇంటి స్థలము) | కలవు | రూ.30,49,469/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:3.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 10. | 4284 | 2285/16-17<br>2289/16-17<br>508/16-17<br>574/18-19 | భీమవరపు వంశీకృష్ణ తండ్రి: ప్రసాద్ | ప్రగడవరం గ్రామం చింతలపూడి మండలం | 321/2<br>321/4<br>Total | Ac 0.60<br>Ac 0.78<br>Ac 1.38 Cts | కలవు | రూ.7,45,815/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 సా:04.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 11. | 2421 | 2120/22-23<br>789/22-23<br>791/22-23 | సరదల తిరుపతయ్య తండ్రి: వెంకయ్య | గుర్వాయిగూడెం గ్రామం టి.నర్సాపురం మండలం | 198/3<br>180/3<br>Total | Ac 4.27<br>Ac 1.89<br>Ac 6.16 Cts | కలవు | రూ.7,36,382/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.12-04-2023 ఉ:10.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 12. | 4961 | 36/21-22<br>83/21-22<br>797/22-23 | వెలిది నాగబాబు తండ్రి: వీరభద్రరావు | కేతవరం గ్రామం టి.నరసాపురం మండలం | 113/1A2<br>137/3A<br>161/1B<br>162/2B<br>164/2B<br>143/1B<br>163/2<br>Total | Ac 1.64<br>Ac 1.58<br>Ac 1.48<br>Ac 0.89<br>Ac 0.81<br>Ac 0.27<br>Ac 0.01<br>Ac 6.68 Cts | కలవు | రూ.20,58,689/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 ఉ:10.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 13. | 308 | 533/17-18<br>534/17-18 | లాల్బాతిసుకు కుమార్ తండ్రి: వి.వి.యస్.ప్రకాశరావు | వాదలపూడి గ్రామం టి.నర్సాపురం మండలం | 21/2B | Ac 8.00 Cts | కలవు | రూ.51,73,158/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 ఉ:11.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 14. | 5938 | 813/22-23 | బత్తుల నాగేశ్వరరావు తండ్రి: రామయ్య | కేతవరం గ్రామం టి.నర్సాపురం మండలం | 98/1B<br>98/1A<br>195/2<br>194/2<br>105/1<br>Total | Ac 0.56<br>Ac 0.56<br>Ac 1.16<br>Ac 1.43<br>Ac 0.69<br>Ac 4.40 Cts | కలవు | రూ.13,94,044/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 ఉ:11.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 15. | 5781 | 788/22-23<br>785/22-23 | సాయిల రామకృష్ణ తండ్రి: వీకరు | గంటిగూడెం గ్రామం టి.నర్సాపురం మండలం | 273/1B1<br>278/1<br>279/2B<br>280/8A<br>280/8<br>260/1A<br>260/9<br>Total | Ac 0.02<br>Ac 1.00<br>Ac 0.10<br>Ac 0.19<br>Ac 0.11<br>Ac 0.10<br>Ac 0.03½<br>Ac 1.55 1/2 Cts | కలవు | రూ.11,10,444/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:12.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 16. | 4228 | 791/22-23 | వెలిది వీరభద్రరావు తండ్రి: శ్రీరాములు | కేతవరం గ్రామం టి.నర్సాపురం మండలం | 161/2<br>137/3<br>113/1<br>Total | Ac 1.48<br>Ac 1.58<br>Ac 1.64<br>Ac 4.70 Cts | కలవు | రూ.15,12,673/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:02.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 17. | 2849 | 790/22-23 | గుర్రం వెంకట గోపాలరావు తండ్రి: మామిళ్ళు | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం | 552<br>553/1<br>553/3<br>557<br>782/2<br>783/2<br>547<br>Total | Ac 0.51<br>Ac 0.20<br>Ac 0.27<br>Ac 0.23<br>Ac 0.66<br>Ac 0.88<br>Ac 3.94<br>Ac 6.69 Cts | కలవు | రూ.37,02,584/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:02.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 18. | 4667 | 808/22-23 | కొనకళ్ళ పాపారావు తండ్రి: సుబ్బారావు | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం | 306/4 | Ac 1.20 Cts | కలవు | రూ.5,03,284/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:3.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 19. | 3320 | 2118/22-23<br>78/21-22 | కొలివి వెంకట సుబ్బలక్ష్మి భర్త: శేషారావు | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం | 236/2 | Ac 0.80 Cts | కలవు | రూ.2,50,870/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 మ:3.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 20. | 5143 | 807/22-23 | చిల్లపల్లి వనమహాలక్ష్మి భర్త: సత్యనారాయణ | చింతలపూడి గ్రామం చింతలపూడి మండలం | 775/1b1<br>775/1a1<br>Total | Ac 0.12<br>Ac 2.35<br>Ac 2.47 Cts | కలవు | రూ.18,57,425/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.11-04-2023 సా:4.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 21. | 5976<br>5977 | 816/22-23<br>810/22-23 | గుబ్బ మహాలక్ష్మి భర్త: ప్రసాద్<br>జలి సుజాతాదేవి భర్త: వరేష్ కుమార్ | జంగారెడ్డిగూడెం గ్రామం జంగారెడ్డిగూడెం మండలం | 453/4 | 92 Sq. Yds (ఇంటి స్థలము) | కలవు | రూ.15,73,565/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.12-04-2023 ఉ: 10.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 22. | 4787 | 2140/22-23<br>782/22-23 | కొలిపల్లి అనంతలక్ష్మి భర్త: వెంకటరావు | టి.నర్సాపురం గ్రామం టి.నర్సాపురం మండలం | 652<br>652/2<br>652/2<br>Total | Ac 1.92<br>Ac 1.00<br>Ac 1.91<br>Ac 4.83 Cts | కలవు | రూ.32,38,125/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.12-04-2023 ఉ: 11.00లకు టి.నర్సాపురం PACS నందు |
| 23. | 3653 | 2243/16-17<br>539/16-17<br>2304/16-17<br>507/17-18<br>567/18-19<br>568/18-19 | కొరాడి స్వర్ణకుమారి భర్త: రామారావు | రాజుపోతేపల్లి గ్రామం టి.నర్సాపురం మండలం | 23 | Ac 2.00 Cts | కలవు | రూ.17,40,518/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.12-04-2023 ఉ: 11.30లకు టి.నర్సాపురం PACS నందు |
| 24. | 304 | 535/17-18 | లాల్బాతి యుగంధర్ తండ్రి: వి.వి.యస్.ప్రకాశరావు | వాదలపూడి గ్రామం టి.నర్సాపురం మండలం | 21/2C | Ac 2.81 Cts | కలవు | రూ.64,69,432/- మిగిలిన మొత్తము+ దర్శిలా వడ్డీ + ఇతర ఖర్చులు | ది.12-04-2023 మ: 12.00లకు టి.నర్సాపురం PACS నందు |

నోట్ : అప్పుకు సరిపడ ఆస్తిని మాత్రమే వేలం వేయబడును.

సం/- జె.విజయరాజు
సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ సేల్ ఆఫీసర్
టి.నర్సాపురం PACS

సం/- కె.నరసింహమూర్తి
అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ సేల్ ఆఫీసర్
టి.నర్సాపురం PACS



జంగారెడ్డిగూడెంలో పరీక్షా కేంద్రం వద్ద తనిఖీ చేస్తున్న దృశ్యం



చింతలపూడిలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సందడి

# ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



కామవరపుకోట హైస్కూల్లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

జంగారెడ్డిగూడెం/కొయ్యలగూడెం/జంగారెడ్డిగూడెం రూరల్/బుట్టాయగూడెం: 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు, తల్లితండ్రుల సందడి కనిపించింది. ఆయా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. కొయ్యలగూడెం విద్యా డివిజన్ పరిధిలోని మండలాల్లో పరీక్ష తొలి రోజు 125 మంది గైర్హాజరైనట్టు డీవైఈఓ ఎం.రామన్నదొర తెలిపారు. మొత్తం 4,650 మంది విద్యార్థులకు 4,525 మంది తెలుగు పరీక్షకు హాజరైనట్టు చెప్పారు. కొయ్యలగూడెం మండలంలో నాలుగు పరీక్షా కేంద్రాల్లో 889 మందికి 40 మంది, పోలవరం మండలంలో రెండు కేంద్రాల్లో 382 మందికి ఎనిమిది మంది, బుట్టాయగూడెం మండలంలో మూడు పరీక్షా కేంద్రాల్లో 717 మందికి 21 మంది, జీలుగుమిల్లి మండలంలో రెండు కేంద్రాల్లో 420 మందికి, 13 మంది, జంగారెడ్డిగూడెం మండలంలో ఎనిమిది కేంద్రాల్లో 1,808 మందికి 26 మంది గైర్హాజరయ్యారు. కుకునూరు మండలంలో రెండు కేంద్రాల్లో 294 మందికి తొమ్మిది మంది, వేలేరుపాడు మండలంలో ఒక కేంద్రంలో 140 మందికి ఎనిమిది మంది గైర్హాజరయ్యారు. ఆయా మండల కేంద్రాల్లో ఎంఈఓలు జలగం సురేష్ బాబు, బీఎస్ స్వరూప్‌లు మాట్లాడుతూ పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరును వివరించారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి ఐక్య వేదిక ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులకు ఉచిత ఆటో సౌకర్యం కల్పించారు. జంగారెడ్డిగూడెంలో ఎనిమిది ఆటోలను ఏర్పాటు చేశారు. 10వ తరగతి విద్యార్థులకు ఆర్టీసీ ఉచిత సర్వీసును అందిస్తోందని ఆర్టీసీ స్థానిక డిపోమేనేజర్ గంగాధర్ తెలిపారు. అన్ని పల్లె వెలుగు బస్సుల్లో విద్యార్థి హాల్ టిక్కెట్‌ను చూపించి ప్రయాణించవచ్చన్నారు.

**తొలిరోజు ప్రశాంతం**

టి. నరసాపురం: మండలంలో పదోతరగతి పరీక్ష తొలి రోజు ప్రశాంతంగా నిర్వహించామని ఎంఈఓ టి.రామమూర్తి తెలిపారు. మొత్తం మూడు కేంద్రాల్లో 534 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, నలుగురు గైర్హాజరయ్యారని చెప్పారు.

**26 మంది గైర్హాజరు**

చింతలపూడి: పదో తరగతి పరీక్షకు మండలంలోని 1,276 మంది విద్యార్థులకు 26 మంది పరీక్షకు గైర్హాజరైనట్టు ఎంఈఓ జి.రామారావు తెలిపారు. చింతలపూడి మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్ష రాశారు. రూరల్ గ్రామాల విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లేక ఇబ్బందులు పడ్డారు. ఆటోలు, ఇతర వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది.

**కె.కోటలో నలుగురు గైర్హాజరు**

కామవరపుకోట: మండలంలో 707 మంది పదో తరగతి విద్యార్థులకు నలుగురు తొలి రోజు పరీక్షకు గైర్హాజరు కాగా, 703 మంది పరీక్ష రాసినట్టు ఎంఈఓ డి.సుబ్బారావు తెలిపారు.

## రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

టి.నరసాపురం: టి.నరసాపురం సహకార సంఘంలో డిపాజిట్‌దారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని 51 విచారణ అధికారి అబ్దుల్ హాది అన్నారు. టి.నరసాపురం సహకార సంఘంపై వచ్చిన ఆరోపణలపై 51 విచారణ చేస్తున్నట్టు చెప్పారు. సంఘ పాజిట్ల సొమ్ము చెల్లిస్తారని, డిపాజిట్లదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నాపరిధిలోని 1500 మందికి వారు తీసుకున్న రుణాల నిర్ధారణ కోసం సమన్లు జారీ చేసినట్టు తెలిపారు. వారికి సమన్లలో సూచించిన తేదీల్లో అభ్యంతరాలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రుణాల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించామని, బకాయిలు వసూలయిన వెంటనే గడువు లోపలే డిపాజిట్ల సొమ్ము చెల్లిస్తారని, డిపాజిట్లదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. విచారణ పూర్తయిన తర్వాత అభ్యంతరాలు స్వీకరించబోమన్నారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు



కొలనులో అయ్యప్పకు అరట్టు ఉత్సవం నిర్వహించిన దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం అయ్యప్ప స్వామి ఆలయ 10వ వార్షికోత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం బలిపీఠాల ప్రతిష్టాపన మహన్యాస పూర్వ క అష్టాభిషేకం, శిఖరాల స్థాపన, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భస్మ కొలనులో అరట్టు ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామివారిని మద్ది దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఆకుల కొండలరావు దర్శించుకున్నారు. మంగళవారం స్వామివారికి పూజలు, భక్తులకు అన్న సమారాధన, మధ్యాహ్నం వారి స్వామి గ్రామోత్సవం ఉంటుందని అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

## ఇంకుడు గుంతలకు నిధులు

లింగపాలెం: జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతల ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయనున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వి.వీరాంజనేయులు తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు ఇంకుడు గుంతలపై ఆర్‌డబ్ల్యూఎస్, గృహనిర్మాణ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఉండాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5,000 చొప్పున చెల్లించనున్నట్టు చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ పాల్గొన్నారు.

## దెబ్బతిన్న మొక్కజొన్న పంట పరిశీలన

పోలవరం రూరల్: ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా కురిసిన ఈదురుగాలుల వర్షానికి మండలంలో పలు చోట్ల మొక్కజొన్న పంట నేలకొరిగింది. సుమారు 450 ఎకరాల్లో వివిధ దశల్లో ఉన్న మొక్కజొన్న పంట దెబ్బతిన్నట్టు ఏఓ రాంబాబు తెలిపారు. దెబ్బతిన్న పంటను సోమవారం వ్యవసాయ శాఖ ఏడీ టీజీ బుజ్జిబాబు ఏఓ కె.రాంబాబు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు దత్తి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు బండారు అప్పారావులు పరిశీలించారు.